చిన్న శేషునిపై మలయప్ప

ప్రశాంతంగా ముగిసిన సిఎం పర్యటన

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున శ్రీవారి పట్టు వస్త్రాలను సమర్పించారు. రాత్రి తిరుమలలోనే బస చేశారు. మంగళవారం ఉదయం మరోసారి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్న ఆయనకు మంగళవాయిద్యాల నడుమ ఆలయ అర్చకులు ఇస్తికాఫల్ స్వాగతం పలికారు. శ్రీవారి దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ముఖ్యమంత్రి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటాన్ని, ముఖ్యమంత్రికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్‌కె రోజా, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సిఎం

చిన్నశేష వాహనానికి ముందు కుటుంబంతో భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుమల

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై ద్వారక కష్ణుడి అలంకారంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఏనుగులు, అశ్వాలు ముందు కదులుతుండగా భక్తుల కోలాటాలు, మంగళ వాయిద్యాలు, కళాప్రదర్శనల నడుమ వాహనసేవ అత్యంత రమణీయంగా జరిగింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హంస వాహనంపై స్వామివారు భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పణ

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో తొలిరోజైన సోమవారం రాత్రి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవేంకటేశ్వరస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందుగా ముఖ్యమంత్రి శ్రీ బేడి ఆంజనేయస్వామివారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడినుంచి మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, కార్యనిర్వహణాధికారి శ్రీ ఎవి.ధర్మారెడ్డి స్వాగతం పలికారు. ఆ తరువాత ముఖ్యమంత్రి ధ్వజస్తంభానికి నమస్కరించుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. వకుళామాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదమంత్రోచ్ఛారణతో వేద పండితులు ఆశీర్వదించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కళంకారీ చిత్రపటాన్ని అందజేశారు.

శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ ప్రారంభం

తిరుపతి స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద తిరుపతిలో రికార్డు సమయంలో నిర్మించిన శ్రీనివాససేతు ఫ్లైఓవర్‌ను సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. తిరుపతి మామిడికాయల మండీ వద్ద జరిగిన శ్రీనివాస సేతు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ రూ.650.50 కోట్లతో 7 కిలోమీటర్ల మేర నిర్మించిన ఫ్లై ఓవర్ తిరుపతి ఆధ్యాత్మిక నగరానికి ఆభరణం లాంటిదన్నారు. ఇది ఇంజినీరింగ్ అద్భుతమని, దీని వల్ల ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయని, యాత్రికులు సులభంగా తిరుమలకు చేరుకోగలగుతారని చెప్పారు. శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో 37.80 కోట్ల రూపాయలతో టీటీడీ నిర్మించిన రెండు హాస్టల్ బ్లాకులను వర్చువల్‌గా ప్రారంభించారు. హాస్టల్ బ్లాకుల్లో మొత్తం 181 గదులు ఉన్నాయి. ఇందులో 750 మంది విద్యార్థులు బస చేయవచ్చు.

టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ

టీటీడీ ఉద్యోగులకు ఇంటి స్థలాల పంపిణీ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు మాట్లాడుతూ వడమాలపేట మండలం పాదిరేడు గ్రామ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం 300 ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించడం టీటీడీ చరిత్రలో ఒక మహత్తర ఘట్టమన్నారు. మొత్తం 6700 మంది టీటీడీ ఉద్యోగులు ఉండగా ప్రస్తుతం రూ.313 కోట్ల వ్యయంతో 3,518 మందికి ఇంటిస్థల పట్టాలు పంపిణీ చేస్తున్నామని, రూ.280 కోట్ల వ్యయంతో మిగిలిన ఉద్యోగులకూ 30 నుండి 45 రోజుల వ్యవధిలో ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కొంతమంది ఉద్యోగులకు ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో గతంలో టిటిడి ఉద్యోగులకు ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని, తిరిగి వారి కుమారుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో ఇళ్లస్థలాలు మంజూరయ్యాయని తెలిపారు. తండ్రీ కొడుకుల హయాంలో టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా తాను పని చేయడం తన అదష్టమన్నారు. టీటీడీ ఉద్యోగుల దశాబ్దాల కలను సాకారం చేసినందుకు ముఖ్యమంత్రివర్యులకు కతజ్ఞతలు తెలిపారు.

గంగమ్మను దర్శించుకున్న సిఎం

ప్రాచీన సంప్రదాయాన్ని పాటిస్తూ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డి తిరుపతి తాతయ్యగుంట గంగమ్మను దర్శించుకుని పూజలు నిర్వహించారు. డెప్యూటీ సీఎం నారాయణ స్వామి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆదిమూలం సురేష్, రోజా, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్పి పరమేశ్వరరెడ్డి, తుడా ఛైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు

రెండు రోజులు తిరుపతి, తిరుమలలో పలు కార్యక్రమాల్లో పాల్గొని మంగళవారం ఉదయం 9.20 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి సాదర వీడ్కోలు లభించింది



విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ

27న కలెక్టర్ వద్ద ధర్నా

సిపిఎం, సిపిఐ పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీల భారీగా పెంచిందని, దీన్ని నిరసిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో 27వ తేదీన కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా పెంచిన విద్యుత్ ఛార్జీలను భరించ లేకుంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు మళ్లీ రూ.250కోట్లు పెంచడం దారుణమన్నారు. వీటిని నిరసిస్తూ వామపక్షాలు చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలను రాష్ట్రాల్లో అమలు చేయాలని ఒత్తిడి తీసుకురావడంతో దేశంలో ఎక్కడా అమలు చేయని రాష్ట్రాలు బిజెపిని వ్యతిరేకంగా నిలబడుతున్నాయి. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బిజెపి చెప్పిన వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తూ విద్యుత్తు చార్జీలను భారీ స్థాయిలో పెంచిందని విమర్శించారు. ఇప్పటికే ఆరు రకాల పన్నులు పేరుతో విద్యుత్ చార్జీలు పెంచగా ఇప్పుడు మళ్లీ పెంచడానికి సిద్ధమైందన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచితే ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు భారం ఉండదని హామీ ఇచ్చారని, ఆ హామీని తుంగలో తొక్కి మరి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎనిమిది సార్లు గత ప్రభుత్వం కంటే ఎక్కువస్థాయిలో కరెంటు చార్జీలు పెంచారని గుర్తు చేశారు. గతంలో వామపక్షాలు చేపట్టిన విద్యుత్ ఉద్యమం మరోసారి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టాల్సి వస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ ప్రశ్నిస్తూ వారిని ప్రశ్నిస్తున్న వారిపై దౌర్జన్యాలు చేస్తూ మరోపక్క ప్రజలపై భారం మోపుతున్నదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజల్లో విస్తతమైన ప్రచార కార్యక్రమాలు వామపక్షాలు చేస్తున్నాయని, ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. విద్యుత్తు చార్జీలను తగ్గించేంతవరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు కే.సురేంద్రన్, పి.చైతన్య, బాలసుబ్రమణ్యం, సిపిఐ నాయకులు గోపీనాథ్, విజయ గౌరీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనానికి పక్కాగా ఏర్పాట్లు

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వినాయక నిమజ్జనానికి సంబంధించి కట్టమంచి చెరువు వద్ద అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. సోమవారం సాయంత్రం కమిషనర్ కట్టమంచి చెరువు వద్ద చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మూడు రోజులు పాటు వినాయక నిమజ్జనం సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన పనులపై అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఏర్పాట్లపై గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతోనూ చర్చించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు నిమజ్జనానికి వీలుగా కట్టమంచి చెరువులో నీటి మట్టాన్ని పెంచడం జరిగిందని, సులభంగా నిమజ్జనం చేయడానికి వీలుగా అదనపు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మెరుగైన లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామని, పారిశుధ్య నిర్వహణ కోసం మూడు షిఫ్ట్‌లలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా హెల్ప్‌డెస్క్, మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెరువు వద్ద ఇద్దరు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. వీటితోపాటు స్వయం సహాయక సంఘాల వారిచే చిరుధాన్యాలు, డ్వాక్రా ఉత్పత్తులతో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. భారీ వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం క్రేన్లను అందుబాటులో ఉంచామన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను నిమజ్జనం చేయడం, టపాకాయలను తక్కువ స్థాయిలో వినియోగించడం ద్వారా నీటి, గాలి కాలుష్యాలను తగ్గించడానికి సహకరించాలని పిలుపునిచ్చారు. నిమజ్జన సమయంలో చిన్నారులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, డీఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఈలు, వార్డు కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

రూటు మారిన రాజ కాలువ..!

ప్రశ్నించిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో రాజ కాలువను కుదించి జరుగుతున్న అక్రమనిర్మాణాలు ఆపాలని, ఆరడుగుల విస్తీర్ణమున్న రాజ కాలువను పునరుద్ధరించుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవంటూ టిడిపి నాయకులు నిరసన తెలిపారు. అనంతరం మున్సిపల్ కమిషనర్, ఆర్టీసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంప్లెక్స్ నిర్మాణానికి అడ్డుగా ఉందని కాలువ కుదింపు చేయడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. ఉన్న కాలువను కడితే ఎవరికీ అభ్యంతరం లేదని తెలిపారు. కొంతమంది కోసం నిబంధనలు గాలికి వదిలి ఇష్టారాజ్యం గా వ్యహరించటం జరిగిందన్నారు. కంచే చేను మేసిన చందంగా పలమనేరు మున్సిపల్ అధికారుల నిర్వాకం ఉందన్నారు. ప్రజలకు చెప్తే ప్రతిపక్షాలపై కేసు నమోదు హెచ్చరికలు చేయడం వంటివి దేనికి సంకేతం అని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నించకూడదా? ప్రజలకు తెలియచేసే బాధ్యత ప్రతిపక్షాలపై లేదా...అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పోలీసులే శ్రీరామ రక్షగా నిలబడటం సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాక్షేత్రంలోనే తెల్చుకుంటామని రానున్న ఎన్నికల్లో టిడిపి అధిక మెజారిటీతో విజయం సాధిస్తుందని తెలిపారు. ఆర్‌బిసి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, మదన్, సుధాకర్, పర్వీన్ పాల్గొన్నారు.

20న పెద్దపంజాణిలో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రజాసమస్యల పరిష్కారానికి మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈనెల 20వ తేదీ బుధవారం పెద్దపంజాణి మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రత్యేకఅధికారులు, మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు వరకు సంబంధిత మండలంలో నిర్వహించే భాగస్వాములు కావాలని తెలిపారు.

పొలిటికల్ సైన్స్ గెస్ట్‌లెక్చరర్ పోస్టులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

స్థానిక వేలూరు రోడ్డులోని సావిత్రమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొలిటికల్ సైన్స్‌లో డిగ్రీ పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు ఈనెల 21వ తేదీ లోపల చేసుకోవాలని పేర్కొన్నారు.

పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపట్టండి : కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ షన్మోహన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారా ఎక్కువ మందికి ఉపాధి అవకాశాల ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్పర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం (డిఐఈపిసి) కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు తద్వారా ఉపాధి అవకాశాలు పెంపుపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పాలసీ 2023-27ని తీసుకొని రావడం జరిగిందని, ఈ పాలసీపై ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, పరిశ్రమల యజమానులతో ఈనెలాఖరులోపు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిఎం డిఐసి చంద్రశేఖర్‌ను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఎస్సీ,ఎస్టీ ఎంటర్ప్యూర్స్ కొరకు వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం పథకంపై అవగాహన పెంచాలన్నారు. పిఎం విశ్వకర్మ స్కీం కింద రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సింగల్ డెస్క్ పోర్టల్ కింద 7.7.23 నుండి 16.923 వరకు 125 అప్లికేషన్‌లు అందగా. 111 అప్లికేషన్‌లు అప్రూవల్ చేయడం జరిగిందన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలలో గంగ్రాజుపల్లిలో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ తెలిపారు. డిస్టిక్ లెవెల్ ప్రీస్క్యూటీని కమిటీ 91 క్లైమమ్స్‌కు రూ.4.41 కోట్లతో సబ్సిడీ మంజూరుకు సిఫారసు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపి) 2023- 24 సంవత్సరంలో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ సెంటర్స్ టార్గెట్ యూనిట్లు 104 కాగా 64 యూనిట్లు మంజూరు, ఏపీ ఖాదీ, లేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ లక్ష్యం 82 కాగా 43 మంజూరు, ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ లక్ష్యం 58 కాగా, మూడు యూనిట్లు మంజూరు కావడం జరిగిందని జిఎండిఐసి వివరించారు. ఈసమావేశంలో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు తీసుకుంటున్న చర్యలపై పరిశ్రమల ఏర్పాటుకు భూముల కేటాయింపు తదితరాంశాలపై చర్చించారు. ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్లకు సంబంధించి ఇన్సెంటివ్ మంజూరు చేయాలని జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య కార్యదర్శి కలెక్టర్‌కు విన్నవించారు. సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు మురళీ కష్ణ, మధుసూదన్ రెడ్డి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు నరేంద్రన్, డిపిఓ లక్ష్మి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి, జిల్లా పండ్ల పరిశ్రమల సమాఖ్య కార్యదర్శి గోవర్ధన్ బాబీ, సిక్కి నేషనల్ ఛైర్మన్ డేవిడ్, ఉమెన్ ఛైర్మన్ వినమ్రత, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే

డిఎం అండ్‌హెచ్ఒ ప్రభావతిదేవి

సర్వేను పరిశీలిస్తున్న డిఎంఅండ్‌హెచ్ఒ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగర పరిధిలోని కాజూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం అంబేద్కర్‌నగర్‌లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్నిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఏడు రకాల పరీక్షలపై ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ అర్బన్ హెల్త్‌సెంటర్ పరిధిలో జరిగే స్పెషల్ డాక్టర్ల మెడికల్ క్యాంప్‌కు సంబంధించి అనారోగ్య బాధితులకు జగనన్న ఆరోగ్య సురక్ష టోకన్స్ పంపిణీ చేశారు. టోకన్స్‌లో తెలిపిన తేదీ ప్రకారం స్పెషల్ మెడికల్ క్యాంపుకు విచ్చేసి అన్నిరకాల పరీక్షలు చేసుకుని తగిన చికిత్స చేయించుకోవాలని తెలిపారు. అత్యవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అద్భుత అవకాశాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో పీహెచ్‌సిలకు బీపీ ఆపరేటర్లు, ఆక్సోమీటర్, థర్మామీటర్లు పంపిణీ చేయడమైందన్నారు. డాక్టర్ శిరీష హెచ్‌డబ్ల్యూసి, స్థానిక వైద్యాధికారి, సూపర్వైజర్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: వ్యాధులను గుర్తించేందుకే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రవేశపెట్టిందని సీహెచ్‌వి పవిత్ర అన్నారు. మంగళవారం మండల పరిధిలోని డీఎం.పురం ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. సీహెచ్‌వి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈపథకాన్ని అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం కేశవులు, పీడీ తిరుమలరాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పట్టి వదలడమే 'ఆపరేషన్ చిరుత'

మూడింటిని సుదూరంగా తరలింపు
ఎస్వీయూ పరిసరాల్లోనూ కలకలం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

లక్షితపై దాడిచేసిన చిరుత దొరికేవరకూ ఆపరేషన్ చిరుత కొనసాగుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి చెబుతున్నారు. కెమెరాలకు చిక్కిన చిరుతలను బోనుల్లో పట్టుకోవడం, కొన్నాళ్లు తిరుపతి జూపార్కుకు తరలించడం, ఆ తరువాత దూరంగా వదిలేయడం షరామామూలుగా జరుగుతోంది. శాశ్వత చర్యలపై ఏమాత్రం దృష్టి పెట్టారో 'శ్రీవారి'కే తెలియాలి. తాజాగా ఎస్వీయూ పరిసరాల్లోనూ చిరుత కనిపించి కలకలం రేపింది. అపుడపుడు చిరుతలు కనిపిస్తుంటేనైనా శాశ్వత చర్యలపై దృష్టి పెడతారేమో వేచి చూడాలి.

జూన్ 24 నుంచి ఇప్పటిదాకా ఐదు చిరుతలను బంధించింది. కౌశిక్ పై దాడి, ఆగస్టు 11న లక్షితపై దాడి చేసి చంపిన చిరుతను గుర్తించేందుకు ఆపరేషన్ చిరుత చేపట్టిన అటివిశాఖ నడక మార్గానికి దగ్గరగా సంచరించే చిరుతలను బోన్లు ఏర్పాటు చేసి బంధిస్తూనే ఉంది. కౌశిక్ ఘటన తరువాత పట్టుబడిన చిరుతను జూన్ 24 నే తిరుపతికి దగ్గరగానే చామల రేంజ్ అటవీ ప్రాంతంలో అటవీశాఖ వదిలిపెట్టింది. ఆ తరువాత పట్టుబడ్డ నాలుగు చిరుతల్లో రెండింటికి ఎస్వి జూ పార్క్ నుంచి విముక్తి కల్పించింది. లక్షితపై దాడి చేసిన చిరుతలు ఈ రెండూ కాదని నిర్ధారించుకున్నాకే ఈ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 11న నడక మార్గంలో లక్షితపై దాడి చేసిన చిరుతను గుర్తించేందుకు తిరుపతిలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ టీం ప్రయత్నిస్తోంది. ఐసర్ సైంటిస్ట్ డాక్టర్ నందిని సేకరించిన నమూనాలు పరిశోధన తరువాత ఈ నెల 13 న నివేదిక వచ్చింది. రిపోర్ట్ ఆధారంగా బంధించిన చిరుతలు మాన్ ఈటర్స్ కాదని గుర్తించడంతో అటవీశాఖ అధికారులు వాటిని వదిలి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.

గత నెల 14న, 17న బంధించిన రెండు చిరుతల నమూనాలు, లక్షిత డెడ్ బాడీ వద్ద సేకరించిన నమూనాలతో పోల్చి లక్షితపై దాడి చేసిన చిరుతలు ఈ రెండూ కాదని తేల్చిన నివేదిక ఆధారంగా ఈ మేరకు నిర్ణయించారు. దీంతో తిరుపతి ఎస్ వి జూ నుంచి రెండు చిరుతలను తరలించారు. ఏపీ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్ అనుమతితో ఒక చిరుతను తిరుపతికి 350 కిలోమీటర్ల దూరంలో గుండ్ల బ్రహ్మేశ్వర అభయారణ్యంలో అటవీశాఖ సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకునివదిలి పెట్టింది. మరో చిరుతను విశాఖపట్నం ఇందిరా గాంధీ జూ పార్క్ కు తరలించింది. ఇంకా జూలో 4, 5 చిరుతలు ఉండగా వాటి నమూనా లకు సంబంధించి రిపోర్టులు వచ్చాక నిర్ణయం తీసుకోనున్నారు అటవీశాఖ అధికారులు. మరోవైపు ఇంకా తిరుమల నడకమార్గాలు, తిరుమల పరిసరాల్లో 5 చిరుతలు ఉన్నట్లు ట్రాప్ కెమెరా ఇమేజెస్ ద్వారా గుర్తించిన అటవీశాఖ క్లోజ్ మానిటరింగ్ చేస్తోంది. ఆదివారం తెల్లవారుజామున కూడా మొదటి ఘాట్ రోడ్డు, ఎస్వీ యూనివర్సిటీ పరిసరాల్లో చిరుత సంచారంపై పుకార్లు రావడంతో అటవీ శాఖ మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది.

అంగన్వాడీ కేంద్రంలో ఎంపీడీవో తనిఖీలు

ప్రజాశక్తి -సోమల: మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరులోని సచివాలయాన్ని, అంగన్వాడీ కేంద్రాన్ని మండల అభివద్ధి అధికారి నాగరాజు మంగళవారం తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలను అందజేశారు. అంగన్వాడీ కేంద్రంలో రికార్డులను పరిశీలించి పౌష్టికాహారం పిల్లలకు తల్లులకు ఏ విధంగా పంపిణీ చేస్తున్నారో పూర్తిస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో

ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి- నగరి: జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో నగరి మున్సిపల్ పరిధి పుదుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎ.శరణ్య, ఎండి శ్యామ్ ప్రతిభ కనబరిచారు. ఈనెల 16వ తేదీన ఓజోన్ పొరను కాపాడుకోవడం, వాతావరణంను రక్షించుకోవడం అనే అంశంపై తిరుపతి సైన్స్ సెంటర్‌లో సింపోజియమ్, క్విజ్‌పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పుదుపేట జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచి జిల్లా స్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, గైడ్ టీచర్ బి.శశిరేఖను ప్రధానోపాధ్యాయులు టివి రమేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

వీధి లైట్లు మరమ్మతు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న లక్కనపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలోని వీధి దీపాలు మరమ్మతుకు గురైనాయి. ఈవిషయాన్ని సర్పంచ్ క్రిష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి చిన్న సుబ్రమణ్యం దృష్టికి తెలపడంతో వారు మంగళవారం విద్యుత్ శాఖ సిబ్బందితో మరమ్మతులు చేపట్టారు. వారివెంట సుబ్రమణ్యం రెడ్డి, రాజేంద్ర, ప్రభాకర్ రెడ్డి, ధనపాల్ పాల్గొన్నారు.

'వైఎస్సార్ బీమా' అందజేత

ప్రజాశక్తి- నగరి: పట్టణ పరిధిలోని పాతభజన గుడివీధికి చెందినకి చెందినఖమర్ కుటుంబ సభ్యులకు మంగళవారం వైఎస్సార్ బీమాసాయాన్ని కౌన్సిలర్లు దయానిధి, గోపాల్‌రెడ్డి, మునికష్ణారెడ్డి అందజేశారు. బాషా భార్య ఎస్.ఖమర్ (48) ఇటీవల మతిచెందారు. ఆమె వైఎస్సార్ భీమా మంజూరు కావడంతో మంగళవారం రూ.10వేలు బాధిత కుటుంబానికి నగదు రూపంలో అందజేశారు. మిగిలిన మొత్తం రూ.90వేలు వారి ఖాతాకు జమ అవుతుందని సచివాలయ అడ్మిన్ భాస్కర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, వాలంటీర్ పాల్గొన్నారు.

ట్యాబ్స్ వాడకంపై శిక్షణ

ప్రజాశక్తి- పలమనేరు : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బైజుస్ ట్యాబ్స్ పైన మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బైజుస్ టాబ్స్‌ను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలి, వాటిలో సమస్యలను ఎలా పరిష్కరించుకోవాలి, టాబ్స్‌లో ఏ విధమైన లోపం ఉందనే అంశం పైన అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో యాక్టివ్ టీచర్ గణితం, ఫిజిక్స్ టీచర్‌ను మంగళవారం పలమనేరు గవర్నమెంట్ హైస్కూల్‌లో15 మండలాలకు సంబంధించిన వారికి శిక్షణా కార్యక్రమం జరిగినది. డిస్టిక్ బైజూస్ నోడల్ అధికారి సుధాకర్, మండల విద్యాశాఖ అధికారులు లీలారాణి, బాల సుందరం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షంషీర్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు ఆమోదంపై హర్షం

ప్రజాశక్తి- యాదమరి: మహిళ రిజర్వేషన్ బిల్లును కేంద్రప్రభుత్వం పార్లమెంట్ ఉభయ సభలో ప్రవేశ పెట్టడం కేబినెట్ అమోదించడం, దేశంలోని ప్రతి మహిళ గర్వించదగ్గ విషయమని పిఆర్‌టియు మహిళ విభాగం హర్షం వ్యక్తం చేసింది. పిఆర్‌టియు జిల్లా మహిళ కార్యదర్శులు షహనజ్, హిమబిందు మాట్లాడుతూ దేశంలో సెప్టెంబర్ 19 చరిత్రలో గుర్తు ఉండి పోతుందన్నారు. ఈరోజున మహిళ రిజర్వేషన్ బిల్లు ఆమోదించడం ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. నాయకులు త్రివేణి, కాంచన, స్వర్ణలత, ఫాతిమా ఉన్నీష, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

జగన్ సింహం కాదు పిల్లి: వినుత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి :రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ సింహం కాదనీ, ఆయనో పిల్లి అంటూ ఎద్దేవా చేశారు జనసేన నియోజకవర్గ ఇంచార్జి వినుత. సీఎం జగన్ తిరుపతి పర్యటన సందర్భంగా సోమవారం వినుతను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భం ఆమె మాట్లాడుతూ వైసీపీ కార్తకర్తలు జగన్ ను సింహంతో పోలుస్తుంటే నవ్వొస్తోందన్నారు. జనసైనికులను రోడ్లపై తిరగకుండా పోలీసులతో అడ్డుకుంటున్న జగన్ ఎలా సింహమవుతాడని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ అన్నా, జనసైనికుల అన్నా జగన్ కు భయమని చెప్పారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న జగన్కు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

'మునస్వామి'కి జాతీయ బంగారు నంది అవార్డు

ప్రజాశక్తి - కార్వేటినగరం: ఎక దాటిగా 20 సంవత్సరాలు సర్పంచ్‌గా పంచాయతీ అభివద్ధికి కషిచేసి పలు అభివద్ధి పనులు చేపట్టిన మునస్వామికి జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు ఉత్తమసేవా పౌరుడిగా జాతీయ బంగారు నంది అవార్డును మాజీమంత్రి వేణుగోపాల ఆచారీ ఆధ్వర్యంలో వల్లూరి ఫౌండేషన్ అధ్యక్షులు వీ.ఆర్ శ్రీనివాసరాజు సోమవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో 2023కి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సర్పంచ్ బంగారు నంది అవార్డు గ్రహీత మునస్వామి మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా పంచాయతీకి 20 సంవత్సరాలు అందించిన సేవలకు వల్లూరి పౌండేషన్ సంస్థ గుర్తించి జాతీయ నంది అవార్డును అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆయన్ను పలువురు నాయకులు, అధికారులు దుకాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సినీ హాస్యనటులు రఘు, రాజన్ పలువురు పాల్గొన్నారు.

అవార్డును అందుకుంటున్న మాజీ సర్పంచ్ మునస్వామి

ఇళ్ల స్థలాలు ఇప్పించండి సార్..

తగవారిపల్లి గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం : ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని మండలంలోని తగువారిపల్లి పంచాయతీ గ్రామస్తులు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో తగ్గువారిపల్లి పంచాయతీకి సంబంధించి ఇళ్ల స్థలాల అర్హుల జాబితాలో తమ పేర్లు ఉన్నాయని, ఇప్పుడు పంపిణీ చేస్తున్న జాబితాలో తమ పేర్లు లేవని వాపోయారు. అసలైన లబ్ధిదారులను విస్మరించి కొత్త లబ్ధిదారులకు పంపిణీ చేపడుతున్నారని ఆరోపించారు. పంచాయతీలో సొంత ఇంటి కల నెరవేరకుండా ఉన్న లబ్ధిదారులు అధిక సంఖ్యలో ఉన్నారని ఇకనైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అసలైన లబ్ధిదారులను గుర్తించాలని కోరారు.

కొనసాగుతున్న టిడిపి రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: చంద్రబాబు నాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని సింగల్ విండో మాజీ అధ్యక్షులు హేమచంద్ర నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో రిలే నిరాహార దీక్షను ప్రధానకార్యదర్శి జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రమేష్, వంశీచౌదరి, రవి, నాగేశ్వరరావు, సుదర్శనం నాయుడు, చిన్నయ్య పాల్గొన్నారు.

వెదురుకుప్పం: చంద్రబాబు నాయుడుపై బనాయించిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఆయనకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మండల క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి కోరారు. మంగళవారం గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలో 7వ రోజు రిలే దీక్షలు కొనసాగుతున్నాయి.

కార్వేటినగరం: కార్వేటినగరంలోని శ్రీబంగారమ్మ ఆలయం వద్ద మండల టిడిపి తెలుగు తమ్ముళ్లు, జనసేన జగన్నాథం ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు ఆరోగ్యంగా ఉండాలని అలాగే బైయిల్ మంజూరు కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెంగల్రాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి, నాగేశ్వరరాజు, తిరుమల నాథ్ తదితరులు పాల్గొన్నారు.

'సాహిత్యం' సమాజ గతిని సూచించే దిక్సూచి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో వైయస్సార్ ప్రభుత్వ కళాశాలలో మంగళవారం తెలుగుశాఖ ఆధ్వర్యంలో బోయి భీమన్న, తాపీ ధర్మారావు జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద మాట్లాడుతూ సాహిత్యం సమాజగతిని సూచించే దిక్సూచి లాంటిదన్నారు. తాపీ ధర్మారావు హేతువాద దక్పథం, బోయి భీమన్న అంబేద్కరిజం అందరికీ అనుసరనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు మోహనరావు, చంద్రబాబు విద్యార్థులకి వారి రచనలు పరిచయం చేసి వాటి నుంచి స్ఫూర్తి పొందలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

30 వరకూ ఓపెన్ వర్సిటీ దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో అధ్యయన కేంద్రంలో డిగ్రీ చేరదలచిన బి.ఏ, బీ.కాం, బీ.ఎస్సీ విద్యార్థినులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు ఫారములు పొందవచ్చును అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్, కో ఆర్డినేటర్ డాక్టర్ కె.మహదేవమ్మ తెలిపారు. ఇంటర్మీడియట్ 2 సంవత్సరములు పాస్ అయినవారు, డిప్లమా 3 సంవత్సరములు పాసైన వారు, ఐ.టి.ఐ 2 సంవత్సరములు పాసైన వారు డిగ్రీలో నేరుగా చేరుటకు అర్హులు అన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ 30-09-2023 వరకు గడువు పెంచడం జరిగిందని అన్నారు. మిగిలిన సమాచారం కొరకు ఈ కింది తెలుపబడిన మొబైల్ నెంబర్ ను సంప్రదించవలసినదిగా అధ్యయన కేంద్ర సమన్వయకర్త డాక్టర్ కె.మహదేవమ్మ వివరించారు. ఇతర మరిన్ని వివరాలకు వసుంధర 7382 92 97 61 చరవాణి నంబర్ ను సంప్రదించాలని కోరారు.

సేంద్రియ సొరకాయలు విరాళం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయ నిత్యాన్నదాన పథకానికి సహజ సిద్ధంగా పండించిన ఒక టన్ను 110 కిలోల సొరకాయలను తొట్టంబేడు మండలం పూడి గ్రామానికి చెందిన జలగం గుణశేఖర్ మంగళవారం విరాళంగా అందజే:ఇనేజ ముక్కంటి దర్శనార్థం వచ్చే భక్తుల ఆరోగ్యం దష్ట్యా తాము సహజ సిద్ధంగా పండించిన సొరకాయలను వితరణ చేసినట్లు దాతలు చెప్పారు. ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, సతీష్ మాలిక్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసల కుమారస్వామి, గరికిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భూమనకు రుణపడి ఉంటాం: హేమలత

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగుల చిరకాల స్వప్నం అయిన ఇళ్ల స్థలాలను ఉద్యోగులకు వచ్చేలా కషిచేసిన తిరుపతి శాసనసభ్యులు, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డికి ఎప్పటికీ రుణపడి ఉంటామని టీటీడీ పద్మావతి మహిళా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు బి. హేమలత స్పష్టం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హేమలత మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ఇళ్లస్థలాల కోసం ఎదురుచూస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఉద్యోగులకు తప్పనిసరిగా ఇంటి స్థలాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడంతో సీఎం సుముఖత చూపారన్నారు. టీటీడీ ఉద్యోగులు నేడు ఎంతో సంతోషంగా ఉన్నారని, తమ చిరకాల వాంఛ నెరవేర్చడంలో కషిచేసిన టిటిడిఈఓ ఏవి ధర్మారెడ్డి, జెఈఓలు సదా భార్గవి, వీరబ్రహ్మయ్యలకు ప్రత్యేక కతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, ప్రధాన కార్యదర్శి అనురాధ, రుక్మిణి, రాజమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్లకు సత్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: నెల్లూరులో జరుగుతున్న జాతీయ స్థాయి కరాటే చాంపియన్షిప్ పోటీల్లో పట్టణానికి చెందిన సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఆ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి క్లారిస్, మూడో తరగతి చదువుతున్న తన చెల్లెలు ఆరాధ్య లు తమ తమ విభాగాల్లో సత్తా చాటి ఛాంపియన్ షిప్ ట్రోఫీని గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు షెర్లీ, శిక్షకుడు ధనుష్ అభినందించి సత్కరించారు.

క్రైం న్యూస్

సమ్మెటతో దాడి

ఒకరు మృతి - మరొకరికి పరిస్థితి విషమం

మృతుడు లోకి రామ్ ముర్ము

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ఇద్దరు వ్యక్తులపై సమ్మెటతో దాడి చేయగా ఒకరు చనిపోగా, మరొకరు తీవ్రగాయాలకు గురై ఆసుపత్రి పాలైన సంఘటన సోమవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఉన్నాయి. గంగాధర నెల్లూరు మండలం చెర్లోపల్లిలో వద్దగల కావేరి గ్రానైట్స్‌లో రాజస్థాన్‌కు చెందిన సతీష్, భావర్ సింగ్, అస్సాంకు చెందిన లోకిరామ్ ముర్ము, ఛత్తీస్గఢ్‌కు చెందిన రాజురామ్ కూలీలుగా పనిచేస్తున్నారు. వీరిలో భావర్ సింగ్ రోజూ మద్యం తాగి వచ్చి మిగిలిన వ్యక్తులతో తరచు భోజనం సమయాల్లో గొడవలు పడుతుండేవాడు. అయితే సోమవారం భావర్ సింగ్‌ని సతీష్, లోకిరామ్ ముర్ములు తిట్టారు. అది మనసులో పెట్టుకొని లోకిరామ్ ముర్ము, సతీష్‌ల నిద్రిస్తున్న సమయంలో వారిపై సోమవారం అర్ధరాత్రి ఫ్యాక్టరీలో వాడే సమ్మెటతో తలపై తీవ్రంగా కొట్టాడు. ఈఘటనలో వారికి తీవ్రమైన గాయాల కావడంతో 108 అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే లోకిరామ్ ముర్ము మతి చెందగా, సతీష్‌ను వేలూరు ఆసుపత్రికి తరలించారు. కూలి రాజురామ్ ఫిర్యాదు మేరకు ఇన్‌ఛార్జి ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ సల్లాఊరు గ్రామానికి చెందిన వెంకటాద్రి (16) తన ద్విచక్ర వాహనంలో వస్తుండగా ముత్తుకూరు క్రాస్ వద్ద బొలేరో వాహనం ఢీకొనడంతో మతి చెందినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై టి. శ్రీనివాసులు తెలిపారు.

అక్రమ మద్యం అమ్ముతున్న

వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు వెదురుకుప్పం ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు. మండలంలోని బలిజపల్లి హరిజనవాడకు చెందిన కె.ధనశేఖర్ తనకున్న చిల్లర అంగడిలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్లు తెలిపారు. నిందితుడు పోలీసులను చూసి పారిపోయే యత్నం చేయడంతో అతన్ని అరెస్టు చేసిన 40 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

నిబంధనలు పాటించాలి: సిఐ

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: పోలీసుల నిబంధనలు పాటించాలని సిఐ నాగరాజు రావు తెలిపారు. మంగళవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మండలంలోని వినాయక ఉత్సవ విగ్రహాల కమిటీ సభ్యులను సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయక ఉత్సవ విగ్రహాలు మూడు రోజులు మాత్రమే ఉంచుకోవాలని, ఆ తర్వాత నిమజ్జనాలు చేపట్టాలని తెలిపారు. నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు వెంటపెట్టుకోకూడదని మధ్యాహ్నం నుండి సాయంత్రం 6 గంటల లోపలు పూర్తి చేయాలని సూచించారు. అలాగే నిమజ్జన సమయాన్ని పోలీసులకు ముందస్తు సమాచారం అందించి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. హెడ్‌కానిస్టేబుల్ గజేంద్ర, వినాయక విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం మేజర్ పంచాయతీ కేంద్రమైన కందూరు గ్రామానికి చెందిన జగనన్న లేఔట్‌లో ప్రజల తాగునీటి అవసరార్థం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు నూతన బోరు డ్రిల్లింగ్ మంగళవారం చేపట్టినట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్టు సర్పంచ్ బాషా మసూద్ తెలిపారు. ఈసందర్భంగా ఎంపీపీ ఈశ్వరయ్య మాట్లాడుతూ జగనన్న లేఅవుట్‌లో ప్రజల సౌకర్యార్థం తాగునీటి బోరు వేయించి ఇంటింటికీ తాగునీరు అందించే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మహబూబ్ బాషా, మోహన్, నాగేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

'బడుగు, బలహీన వర్గాలకు సంపూర్ణ న్యాయం'

ప్రజాశక్తి- పాలసముద్రం: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సభ్యులు డి.కన్నన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పుష్పరాజ్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కలికిరి నారాయణస్వామి మాట్లాడుతూ దుర్మార్గమైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ప్రజలను కాపాడి దశదిశ ఏర్పరిచేది కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. రాబోయే తరానికి స్వచ్ఛమైన పాలనను అందించేది, దేశ యువతకు మహిళలకు అట్టడుగున ఉన్న బడుగు బలహీన వర్గానికి సంపూర్ణ న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ నడవబోతుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి నాయకులను గుర్తించి కాంగ్రెస్ పార్టీని అంతర్గతంగా బలోపేతం చేసే దిశగా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. అడ్వకేట్ మనీకష్ణ, పోటుగారి భాస్కర్, గోవర్ధన రెడ్డి, బండ్ల సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.

21న గురజాడ సాహిత్యంపై సదస్సు

ప్రజాశక్తి- పలమనేరు: తెలుగు సాహిత్య సాంస్కతిక సమితి ఆధ్వర్యంలో పలమనేరులోని కళామందిరంలో ఈనెల 21వ తేదీన గురజాడ సాహిత్యంపై సదస్సు నిర్వహించినట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసీనాథం నాయుడు మంగళవారం ఓ ప్రకటనలతో తెలిపారు. ఈసందర్భంగా గురజాడ రచనలపై మాట్లాడిన విద్యార్థులకు బహుమతులు అందించినట్లు పేర్కొన్నారు.

మొక్కలే జీవనాధారం

ప్రజాశక్తి-పెద్దపంజాణి:

మొక్కలతోనే భవిష్యత్ తరాలు మనుగుడా సాధ్యమని రాష్ట్ర నేషనల్ హ్యూమన్ రైట్స్ సెల్ అధ్యక్షులు ఎస్.అంజప్ప అన్నారు. మంగళవారం నిడిగుంట గ్రామంలో ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ వెలుపల, నిడిగుంట, పలమనేరు రోడ్డుకు ఇరువైపులా సుమారు 500 మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అంజప్ప మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్ని కాపాడడం కోసం చెట్లుతోనే సాధ్యమని అందుకు ప్రజలు విధిగా చెట్లు నాటి పెంచాలని చెట్లు వల్ల ఉపయోగం ఆవశ్యకతను తెలియజేస్తూ తనసొంత ఖర్చులతో నాటించారు. నిడిగుంట సర్పంచ్ రెడ్డివారి సుబ్రమణ్యంరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT CHITTOOR
ARC.No. 87 OF 2020

Between:
Kapil ChitS(Hyd) Pvt., Ltd., Madanapalli Rep., by its Legal Officer ...Disputant
And
C.Reddy Prasad & others ..Opponents

SUMMONS TO OPPONENTS NO. 4

To
4. U. Muralidhar, S/o U. Subramanyam, Working as Telecom Techinician, BSNL Office, Chittoor Town, Mandal and District, residing at D.No. 26-156-1-2, T M Palyam, Punganur Mandal, Chittoor District.

Sir's,
Please take notice that the above case is posted to **24-09-2023** for your appearance. You may appear either in person or through an advocate on **24-09-2023** at 10.30 A.M. Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: **24-09-2023**

Sd/-
SRI. M. RAJESH,
M.COM., LLB.,
ADVOCATE
TIRUPATI

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE PALAMANER
O.S. NO. 418 of 2022

Between:
S. Suseel Kumar .... Plaintiff
And
N.H.Mrunalini .....Defendant

SUMMONS TO THE DEFENDANT

To
N.H.Mrunalini, aged about 50 years, W/o N.R. Hemakumar, Hindu, House Wife, residing at D.No.3-199/15, Neellakunta, Palamaner, Town, Post and Mandal, Chittoor District, A.P.

Please take notice that the Plaintiff filed the above case against you for permanent injunction in respect of the suit schedule propertities.
The above suit is posted to 10.11.2023 for your appearance. So you can appear either in person or through your advocate before the Court on 10.11.2023 at 10.30 A.M. and file your objections if any in the above case. Failing which the matter will be decided in your absence basing on the records available.

" BY ORDER OF THE COURT "

Palamaner,
Date : 17.09.2023

B. MOHAN REDDY, B.Com., LLB.,
Advocate, Palamaner.

Before the Deputy Registrar of Chits/Arbitrator: Chittoor
I.A.No.10/2023, ARC No.27/2018

M/s Margadarsi Chit Fund Pvt. Ltd. Tirupati Rep by its Manager/Foreman ...Disputant/Petitioners
V/s
Mr P.A.Sreenath & Others ...Opponents/Respondents

I.A. Notice to Respondent No.2

R2) Avala Bhaskar Reddy, S/o A.Narayana Reddy, a/a 48 Years, D.No.13-196, Newpet, Madanapalle Road, Palamaner, Chittoor Dist.

Please take notice that the above Dispute is posted to 03.10.2023 for your appearance before the above said Honourable District Registrar/Arbitrator Office, Chittoor at 10.30 A.M. either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absence, as exparte.

Hg Date: 03.10.2023

K.RAMESH BABU
Advocate, Tirupati. Cell: 94400 95932

IN THE COURT OF ADDITIONAL SUBORDINATE JUDGE AT PONNERI
I.A.NO. OF 20
M.C.O.P. NO. 420 OF 2017

Elumalai .... Petitioner
Vs
1). Chengula Sambasiva
2). Reliance General Insurance Co. Ltd., ...Respondents

To
Chengula Sambasiva, S/o C. Subramaniyam, Kotrakona Harijanawada, G.D. Nellore Mandal, Chittoor District - 517125.

PAPER PUBLICATION

Please take notice that the above M.C.O.P. NO. 420 OF 2017 have been for your appearance on 26-09-2023 at 10.30 A.M. before the Hon'ble Additional Subordinate Judge at Ponneri. Here, you (or) Your Pleader to appear before the Hon'ble Additional Subordinate Judge at Ponneri on that day. Failing which you will be set Ex-Parte and the casw will be decided on merits.
Hg Date : 26.09.2023

K. HARIBABU, B.Sc., B.L.,
G. LOGU, M.A., B.L.,
Counsel for petitioner.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE : CHITTOOR
O.S.No.59 OF 2016

Between:
T.Venkatesulu Naidu & another ...Plaintiffs
And:
C.Krishnamoorthy Naidu & 14 others ......Defendants

SUMMONS TO DEFENDANTS 3,5, & 6

To:
3.Smt Vijaya,
W/o C.Balakrishnama Naidu
5.T.Nanda Naidu@ Bhakthavatchala Naidu
S/o C.Kesava Naidu,
6.T.Bujji Naidu@ Prabhakar Naidu
S/o C.Kesava Naidu
All are residing at Vengamanaayanipuram Village, N.R.Peta Post, Chittoor Mandal and District

Sir, Whereas the Plaintiff have filed the above said suit for declaration of thier right and title with regard to half share of the plaint schedule property against you and others and the above suit stands posted to **17-10-2023** for your appearance. If you do not appear on the above date at **10.30 A.M** either in person or through your advocate the matter will be decided exparte.

Sd/- V.RAMANARAYANA REDDY
Advocate for the Plaintiff
Place:Chittoor, Date: 18-09-2023